దేశమంతా యూరియా కొరత

- రైతులకు మంత్రి తుమ్మల లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యూరియా కొరత ఒక్క తెలంగాణలోనే కాకుండా దేశమంతా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. రైతులు ఆందోళనలు చేయడం, చెప్పులు క్యూలైన్లల్లో పెట్టడంపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న నేపథ్యంలో మంత్రి స్పందిస్తూ రైతాంగానికి బహిరంగ లేఖ రాశారు. యూరియా కొరతకు కారణాలను లేఖలో వివరించారు. "రాష్ట్రంలో యూరియా కొరతకు రెండు ప్రధానకారణాలున్నాయి.. మొదటిది రాష్ట్రానికి దిగుమతి ద్వారా కేటాయించిన యూరియా ప్రపంచవ్యాప్తంగా జియో పాలిటిక్స్ నేపథ్యంలో ఎర్రసముద్రంలో నౌకాయానం నిలిచిపోయింది. ఆగస్టు వరకు రాష్ట్రానికి దిగుమతి ద్వారా 3.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. కానీ, నౌకాయానం నిలిచిపోవడంతో సమయానికి రాలేదు. రెండో కారణం దేశీయంగా యూరియా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గస్థాయిలో లేకపోవడం. రామగుండం ఫ్యాక్టరీ నుంచి 1,69,325 మెట్రిక్ టన్నులు కేటాయించారు. కానీ, ఆ ఫ్యాక్టరీ 1,06,853 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసింది. 62,473 మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పండని' మంత్రి లేఖలో పేర్కొన్నారు. రామగుండం నుంచి అత్యధిక కేటాయింపులు జరపాలని కేంద్రాన్ని కోరినా ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తిలో కేవలం 40 శాతమే రాష్ట్రానికి కేటాయించింది. అయితే, మే నుంచి ఈనెల వరకు 78 రోజులు ఆ ఫ్యాక్టరీలోజరగలేదు.రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి రాలేదు.

ఆక్స్‌ఫర్డ్ తరహాలో ఉస్మానియా యూనివర్సిటీ

- డిసెంబర్‌లో మీటింగ్ పెట్టండి... మళ్లీ వస్తా
- మీకు కావాల్సిన నిధులు మంజూరు చేస్తా
- యూనివర్సిటీ అభివృద్ధిని అడ్డుకునే వారిని ఓడించండి
- బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఒయును బతకనివ్వదు
- 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ : సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉస్మానియా యూనివర్సిటీని ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం విశ్వవిద్యాలయంలో రూ.90 కోట్లతో నిర్మించిన దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఎం మాట్లాడుతూ ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయం తరహాలో సకల వసతులు సమకూర్చేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకోసం యూనివర్సిటీకి చెందిన పలువురు సభ్యులుగా నిపుణుల కమిటీని వేయాలని సూచించారు. అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. "తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ. తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివి. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పివి నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఇక్కడి చదువుకున్న వారే. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది ఈ యూనివర్సిటీలోనే. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఇది. కొంతమంది రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఈ విశ్వవిద్యాలయం ముందుకు తీసుకెళ్లింది. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి ఈ యూనివర్సిటీకి చెందిన విద్యార్థే. ఎంతో మంది మేధావులను అందించిన ఘన చరిత్ర ఉస్మానియా యూనివర్సిటీ సొంతం" అని సిఎం కొనియాడారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఈ విద్యాలయాన్ని

సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందని ఆరోపించారు. దీనికి పూర్వ వైభవం తీసుకు వస్తామని ప్రకటించారు. ఆ క్రమంలోనే చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని గుర్తు చేశారు.108 ఏండ్ల చరిత్రలో దళితుడు వైస్ ఛాన్సెలర్ కాలేదని,. ప్రస్తుతం తమ ప్రభుత్వం దళితుడిని విసిగా నియమించిందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రావాలని ఆకాంక్షించారు.

యువత రాజకీయాల్లోకి రావాలి..

దేశానికి యువ నాయకత్వం అవసరమని సిఎం రేవంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. "దేశంలో 60 శాతం జనాభా 35 ఏండ్ల లోపు వారే. ఇది మన దేశ సంపద. 21 ఏళ్ల వయసులో ఐఎఎస్‌లు దేశానికి సేవలందిస్తున్నప్పుడు... శాసన సభలో అడుగు పెట్టేందుకు 35 ఏండ్ల వయోపరిమితి ఎందుకు?" అని సీఎం ప్రశ్నించారు. వయోపరిమితిని 21 ఏండ్లకు ఎందుకు తగ్గించకూడదో ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించారు. యూనివర్సిటీలు చదువులకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని అన్నారు. "సైద్ధాంతికపరమైన భిన్నాభిప్రాయాలపై చర్చలు జరగాలి. సాంకేతిక పరమైన చర్చలు జరగాలి. వర్సిటీలు, విద్యాలయాల్లో సిద్ధాంతపరమైన పోరాటాలు, సామాజిక చైతన్య ఉద్యమాలు లేని కారణంగా చిన్న చిన్న కాలేజీల్లో కూడా విద్యార్థులు గంజాయి సేవించడం లాంటి వ్యసనాల బారిన పడుతున్నారు. ఇది మంచి పరిణామం కాదు" అని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాలయాలు విద్యతో పాటు దేశానికి నాయకత్వం వహించే నిపుణులను తయారు చేయాలని ఆకాంక్షించారు

ఓయూలో పోలీసులు కనిపించొద్దు..

ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు కనిపించొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. "నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది. వారి ఉచ్చులో మీరు పడొద్దు. సమస్యలుంటే ఉంటే మాకు చెప్పండి. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టండి. మళ్లీ యూనివర్సిటీకి వచ్చి అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తా." అని రేవంత్ ప్రకటించారు.

15 రోజుల్లో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ...

ప్రొఫెసర్ కోదండరామ్‌పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి ఆయన ఎమ్మెల్సీ పదవి తొలగించారని సిఎం ఆరోపించారు. మరో 15 రోజుల్లో ఆయన మళ్లీ ఎమ్మెల్సీ అవుతారని సీఎం స్పష్టం చేశారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఆయనకు తమ సర్కార్ సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఆయన పదవి పోయిందని కొంతమంది నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. "అపోహలకు లోను కాకండి. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు. వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి. వాళ్ల తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటి వారు. అలాంటివారు మళ్లీ అధికారంలోకి వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు" అని సిఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు ఇవ్వకుంటే.. తాళాలు పగులగొట్టి పేదలకిస్తాం

- అర్హులందరికీ 6 గ్యారంటీలు అమలు చేయాలి
- పాలడుగు భాస్కర్
- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వకుంటే తామే తాళాలు పగులగొట్టి పేదలకిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. ప్రజాసమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజాదర్బార్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆశిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వాటిపై మాట్లాడకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. జిల్లాలో లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వర్షం వస్తే కురుస్తున్నాయని, పెచ్చులు ఊడుతున్నాయని, నాణ్యత లేకుండా నిర్మాణం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వమే డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మరమ్మతులు చేయించాలని కోరారు. కేటాయించిన ఇళ్లలో తాగునీరు, రవాణా సౌకర్యం లేదన్నారు. మిగిలిన ఇండ్లను కలెక్టర్ వెంటనే లబ్దిదారులకు ఇవ్వాలని, లేకపోతే ఇండ్ల తాళాలు పగులగొట్టే కార్యాచరణ సిపిఎం తీసుకుంటుందని హెచ్చరించారు. ఇళ్లు లేని పేదలకు జాగాలు, ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి బడ్జెట్ కేటాయించాలని కోరారు.

ఫ్రీ బస్ సరే.. మహిళలకు రూ.2,500, ఉచిత గ్యాస్, నిరుద్యోగ భృతి, పెంచిన పెన్షన్ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఐటి హబ్, ఫార్మా హబ్ ఏర్పాటు చేస్తాం అంటున్న సిఎం.. పేదల బతుకులను మాత్రం మురికిపట్టి పోయేలా చేస్తున్నారని విమర్శించారు. సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. 15 రోజుల్లో సమస్యలను పరిష్కరించేలా అధికార యంత్రాగం కదలకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రమ మాట్లాడుతూ.. జిల్లాలో తమ పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేస్తే అనేక సమస్యలు వెలుగు చూశాయన్నారు. పేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్స్ వద్ద సౌకర్యాలు లేకపోతే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. పింఛన్ రూ.6 వేలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, ఎ.అశోక్, ఐ.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, రాథోడ్ సంతోష్, ఎ.నరేష్, లింగస్వామి, లక్ష్మణ్, ఎం.శంకర్, వెంకన్న, నాయకులు గణేష్, నర్సింగ్‌రావు, కిష్టప్ప, ఆంజనేయులు, మంగ పాల్గొన్నారు.

బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు రండి

- సిఎంకు ఉత్సవ సమితి ఆహ్వానం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. సిఎంను ఆహ్వానించేందుకు సోమవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల ముఖ్యమంత్రి ఇంటికి బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్‌రెడ్డి, వెళ్లారు. సీఎంతో భేటీ అయ్యారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు రావాలని సిఎంను ఆహ్వానించారు.

నేషనల్ టీచర్స్ అవార్డ్స్ 2025కు ఎంపికైన ఎం పవిత్ర

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నేషనల్ టీచర్స్ అవార్డ్స్ -2025కు తెలంగాణకు చెందిన టీచర్ ఎం పవిత్ర ఎంపికయ్యారు. కేంద్ర విద్యాశాఖ జాతీయ స్థాయిలో ఇచ్చే పురస్కారానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 45 మందిని ఎంపిక చేసింది. తెలంగాణ నుంచి అవార్డు కోసం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ జడ్‌పిహెచ్‌ఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఎం పవిత్రను ఎంపిక చేశారు. అవార్డును సెప్టెంబర్ 5న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించే ఉత్సవంలో అందజేయనున్నారు. ఈ అవార్డుతో పాటు ప్రశంసా పత్రం, రూ.50 వేల నగదు, సిల్వర్ మెడల్‌ను అందజేస్తారు.

మలబార్ గోల్డ్‌లో రత్నాభరణాల ప్రదర్శన

హైదరాబాద్ : ప్రముఖ అభరణాల రిటైల్ చెయిన్ మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తన సోమాజిగూడ షోరూంలో సరికొత్త రత్నాభరణాలను ప్రదర్శించింది. సరికొత్త రత్నాభరణాలకు సంబంధించిన 'వ్యాన'ను ఆవిష్కరించింది. 18, 22 క్యారట్ల బంగారంతో వీటిని తయారు చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా అన్ని రకాల రత్నాలు, అన్‌కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25 శాతం వరకు తగ్గింపును పొందవచ్చని పేర్కొంది. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించింది.

ముగిసిన మెడికవర్ ఎలివేట్ ఇఎన్‌టి సమ్మిట్

హైదరాబాద్ : హైటెక్‌సిటీలోని మెడికవర్ హాస్పిటల్స్ ఇటీవల రెండు రోజుల పాటు టి హబ్‌లో ఎలివేట్ ఇఎన్‌టి సమ్మిట్ 2025ను నిర్వహించినట్లు తెలిపింది. ఈ రెండవ ఎడిషన్‌ను "రైనాలజీ అండ్ స్కల్ బేస్ సర్జరీ: ఫండమెంటల్స్ టు ది ఫ్రంటియర్" అనే ప్రధాన థీమ్‌తో జరిగిందని వెల్లడించింది. దీనికి అనేక దేశీయ, అంతర్జాతీయ నిపుణులు పాల్గొని తాజా పరిణామాలను పంచుకున్నారు. సమ్మిట్‌లో డిడాక్టిక్ లెక్చర్లు, కీలక ప్రసంగాలు, సింపోసియా, ఇంటరాక్టివ్ డిస్కషన్స్ జరిగాయి. ఈ సందర్భంగా మెడికోవర్ హాస్పిటల్స్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ. శరత్ రెడ్డి మాట్లాడుతూ.. "మెడికవర్‌లో మా లక్ష్యం నిరంతర విద్యా సంస్కృతిని పెంపొందించడం. వైద్యులు గ్లోబల్ నలెడ్జ్‌తో శక్తివంతం అవుతున్నప్పుడు, దాని చివరి లబ్ధిదారులు రోగులే. వారికి మరింత సురక్షితమైన, ప్రభావవంతమైన, కరుణతో కూడిన చికిత్స అందుతుంది." అని అన్నారు.

జాన్‌వెస్లీ, ఇతర నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

- అనాజ్‌పూర్ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలివ్వాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా అనాజ్‌పూర్ భూపోరాటం సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.నర్సింహా, రైతు సంఘం జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, స్థానిక రైతులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అనాజ్‌పూర్ రైతులకు పట్టా పాసుపుస్తకాలివ్వాలని డిమాండ్ చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ రెవెన్యూ సర్వేనంబర్లు 274, 275, 276, 277, 278, 281లో 125 ఎకరాల సీలింగ్ భూమిని 125 మంది పేదలకు 1991లో అప్పటి ప్రభుత్వం అసైన్డ్ చేసిందని పేర్కొంది. 'సర్టిఫికెట్లు, పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసింది. ఆ భూములను నాటి నుండి నేటి వరకు ఈ రైతులు సాగు చేసుకుంటున్నారు. కానీ ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు చేయలేదు. ధరణి పాసుపుస్తకం ఇవ్వలేదు. దీంతో రైతు భరోసా, రైతు బీమా, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, బ్యాంకులోన్లు రాక ఈ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు'ని సిపిఎం తెలిపింది. తమకు కొత్త పాసుపుస్తకాలు ఇచ్చి న్యాయం చేయాలని బాధిత రైతులు ఎనిమిదేళ్లుగా అనేకసార్లు జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ, తహశీల్దారును కలిసినా ఫలితం లేదని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో సిపిఎం అబ్దుల్లాపూర్‌మెట్టు మండల కమిటీ బాధిత రైతులకు అండగా నిలబడిందని తెలిపింది. ఈ నేపథ్యంలో సోమవారం జాన్‌వెస్లీతో పాటు, బాధిత రైతులు భూమి దగ్గరకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని వారిని అక్రమంగా అరెస్టులు చేయడం తగదని హితవు పలికింది. తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. అరెస్టు చేసి పహడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో బంధించిన సిపిఎం నేతలను, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. బాధిత రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలిచ్చి, ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేసింది.

విద్యతోనే ప్రపంచంతో పోటీ పడగలం

- వచ్చే 50 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని విద్యారంగ అభివృద్ధి
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది, రాష్ట్రాలు దాటి ప్రపంచంతో పోటీ పడటం విద్య ద్వారానే సాధ్యం' అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు సంస్థ విద్యారంగంపై రూపొందించిన కాఫీ టేబుల్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెనుకబాటు తనాన్ని రూపుమాపాలన్నా, సమ సమాజ స్థాపనకు ముందడుగు పడాలన్నా విద్య ఒక్కటే మార్గమని నొక్కి చెప్పారు. మాజీ ప్రధాని నెహ్రూ వేసి పునాదులు, అనేక మంది ప్రధానులు, సిఎంలు తీసుకొచ్చిన విధానాలతో విద్యారంగం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ఐఐటీలు, ఆర్‌ఈసీలు, యుజీసీ ఆధ్వర్యంలో పలు యూనివర్సిటీల ఏర్పాటు మూలంగా తెలుగువాళ్లు ప్రముఖ కంపెనీల సీఈఓల స్థాయికి ఎదిగారని వివరించారు. వ్యక్తులు స్థాపించిన విద్యాసంస్థలు యూనివర్సిటీల స్థాయికి ఎదిగి అడ్వాన్సుడ్ టెక్నాలజీని బోధించే స్థాయికి చేరాయన్నారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ భావించి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్ రూపొందించామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన 100 ఐటిఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని, వివిధ పరిశ్రమల అధిపతులు సూచించిన సిలబస్ ను వాటిలో ప్రవేశపెట్టామని తెలిపారు. రూ.200 కోట్ల పెట్టుబడితో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కోటి ఉమెన్స్ కాలేజీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి రూ.500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామనీ, బీసీల నియామకం చేశామని తెలిపారు. తెలంగాణలో దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన విద్యావైద్యంపై దృష్టి సారించామన్నారు. రాబోయే 50ఏండ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తోందన్నారు.

వైద్య అనుబంధ వృత్తుల రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేయండి

- మంత్రి దామోదర రాజనర్సింహకు జాయింట్ ఫోరం వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైద్య అనుబంధ వృత్తుల రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని వైద్య అనుబంధ వృత్తుల జాయింట్ ఫోరం ప్రధాన కార్యదర్శి మంచాల రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మంచాల రవీందర్ నేతృత్వంలో ఫోరం నాయకులు, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ బాధ్యులు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూ, అదనపు కార్యదర్శి ఆయేషాలను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. కౌన్సిల్ ప్రాముఖ్యతను వివరించారు. కేంద్ర ప్రభుత్వం 2021 మార్చిలో వైద్య అనుబంధ వృత్తుల జాతీయ కమిషన్ ఏర్పాటు చేసింది. వైద్య రంగంలో పని చేసే వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తప్ప మిగతా 57 రకాల వైద్య అనుబంధ వత్తులను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి జాతీయ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ చట్టం ప్రకారం ప్రతి రాష్ట్రంలో రాష్ట్ర కౌన్సిల్ ఏర్పాటు చెయ్యాలి. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సార్లు రాష్ట్రాలను ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చింది. చివరికి సుప్రీంకోర్టు కూడా రాష్ట్రాలు వెంటనే రాష్ట్రీయ కౌన్సిల్స్ ఏర్పాటు చెయ్యాలని ఉత్తర్వులిచ్చింది. దేశంలో 11 రాష్ట్రాలు తప్ప అన్ని రాష్ట్రాలు ఏర్పాటు చేశాయి. తెలంగాణ ప్రభుత్వం 2022లో చైర్మెన్, ముగ్గురు కో ఆప్షన్ నెంబర్లతో రాష్ట్ర కౌన్సిల్ ఏర్పాటు చేసింది. కానీ ఇతర ప్రొఫెషనల్ సభ్యులను కానీ, కార్యాలయాన్ని కానీ కేటాయించలేదు. చైర్మెన్‌గా నిమ్స్‌కి చెందిన డాక్టర్ విజయ్ కుమార్‌ను అపాయింట్ చేశారు. అయితే ఇతర సభ్యుల నియామకం కానీ కార్యకలాపాలు జరగకుండానే ఆయన కాల పరిమితి పూర్తయింది. కొత్త ప్రభుత్వం వచ్చాక కౌన్సిల్ ఏర్పాటు అవుతుంది అనుకున్నా ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికైనా కౌన్సిల్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలి..... అని వారు కోరారు. మంత్రిని కలిసిన వారిలో వైద్య అనుబంధ వృత్తుల జాతీయ కమిషన్ సభ్యులు, నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, కౌన్సిల్ మాజీ చైర్మెన్ డాక్టర్ విజయ్ కుమార్, సొసైటి ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ తెలంగాణ అధ్యక్షులు దామోదర నాయుడు, ఫోరం కోశాధికారి ఎం.ఎ.వారిస్, సైకియాట్రిక్ సోషల్ వర్కర్ అనితా రెగోలు ఉన్నారు.

విద్యార్థుల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం : హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఎం రేవంత్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్య అని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అరెస్టయిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను అరెస్టు చేసేందుకేనా విద్యాశాఖను, హోం శాఖను తమ వద్ద పెట్టుకున్నది? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మీరిచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నారని, వారిపై కూడా నిషేధాజ్ఞలు విధిస్తారా? అని నిలదీశారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నారని విమర్శించారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I, AT: HYDERABAD

S.A.NO: 20 OF 2023

Between:
M/s Maxxtoch Imppex Pvt Ltd., & Others ...Applicant
And
SBI & Others ...Respondent

To,
Mahender Gopl
S/o Venkatesh Gopl
R/o# 4-6-366, Chudi Bazar,
Opp: Jain Mandir, Nampally,
Hyderabad-500001
Telangana.

Please take notice that my client M/s Maxxtouch Imppex Inida Pvt Ltd., filed the S.A.no. 20 of 2023 against you before the Hon'ble DRT-I Hyderabad and the Hon'ble Tribunal was pleased to order notice and posted the matter on **Dt. 08-09-2025 at 11.00 Am** for your appearance.
This is for your Information.

(BY COURT ORDER)
PSN.RAVINDRA
A. TANUJA
ADVOCATES
#203 Ashoka Chmber,
Opp Newl MLA Quarters,
Adarsh Nagar, Hyderabad

IN THE COURT OF PRL SENIOR CIVIL JUDGE JMFC AT ANEKAL

O.S.No.527/2022

Smt. SHYALAJA, W/o Prabhakar, aged about 52 years, R/at No 25/1, Basapura Village, Begur Hobli, Bangalore South Taluk ... **Plaintiff**
And: Anusha & others ...Defendants

SUMMONS TO DEFENDANTS
No.14

14. SRI. ERRBOLU HYMAVATHI, W/o Venkata Jagannadha Sathyanarayan .E, aged about 47 Years, R/at No 4-137/A, Latha Kumari, Hospital Road, Ayyagari peta, Sathupali, Khamman-507 303, Telangana.

You are by informed that the above plaintiff has filed the suit against the defendants for relief of Specific performance in respect of suit schedule properties.

SCHEDULE-A: land bearing Sy No 12/1 measuring 1 acre 35.08 guntas duly converted purpose vide order No ALN(AK)SR/78/2-12-13 dated 20.7.2012 of Kunamadiwala Village, kasaba Hobli, Anekal Taluk.

SCHEDULE-B: land bearing Sy.No 12/4 measuring 0-18.08 guntas duly converted purpose vide order No ALN(AK)SR/78/2-12-13 dated 20.7.2012 of Kunamadiwala Village, kasaba Hobli, Anekal Taluk.

SCHEDULE-C: 11 ½ site out of 23 sites formed in the "A" & "B" schedule properties situated at Kunamadiwala Village, kasaba Hobli, Anekal Taluk.

This Hon'ble court was pleased to fix the date of your appearance on **10/12/2025** at **11.00 AM** in person or through the pleader, failing which the said case will be heard and disposed at your absence placed ex-parte.

Given under my hand and seal of the Court on this 21/08/2025

By order of the Court, Chief Ministerial Officer, Senior Civil Judge & JMFC Court, Anekal

Advocate For plaintiff:
P. B. Manjunath Reddy
Mariyappa Layout, Anekal.

నోటీసు
మహారాజశ్రీ 3వ అదనపు జిల్లాజడ్జి కోర్టు, ఒంగోలు
I.A. 19/25 in O.S. 98/2018

Between :
కాలువ దేదీప్య ... పిటీషనరు/వాది
మరియు
1) కాలువ వెంకటాచలం మరియు 4 ఇతరులు
.... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు 1 to 5
2) దాసరి శివకుమారి మరియు 2 ఇతరులు
... ప్రతిపాదిత రెస్పాండెంట్స్ 6 to 8

To,
Praposed Respondent No.8
దాసరి బాలకృష్ణ, S/o Late హనుమంతరావు, Presently O/o IBM Services,గచ్చిబౌలి ఏరియా, హైదరాబాద్, తెలంగాణా.

పై కేసులో మిమ్ములను పార్టీగా చేరుస్తూ I.A. No. 19/25 పిటీషన్ దాఖలు చేయగా, నోటీసులు తీసుకొనని కారణంగా I.A. 442/25 లో 6-8-2025 న పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఆర్డరు వేసి వున్నారు. కావున 2025 సం౹౹ 9వ నెల 12వ తేదీన పగలు 10 గం.లకు నీవు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరయి వారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియ చేయడమైనది.

వాయిదాతేది : 12-9-2025

కె.వరప్రసాద్,
పిటీషనర్ తరపు న్యాయవాది,
గుంటూరు. సెల్ : 7893862499

IN THE COURT OF THE MVACT CUM CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No. 607 OF 2025

Between:
Pallepogu Mukanya and Others ...Petitioners
AND
P. Adam and Others ...Respondents

To,
Res No. 1
Pallepogu Adam, S/o. Musalaiah, Aged: Major, Occ: Business, R/o.1-21, Thukapalle Village and Mandal, Yadadri District-508112.
Res No. 2
Kopisetti Mangamma, W/o. Rambabu, Aged: Major, Occ: Business, R/o. 1-42, Madhavapattanam, Samalkot, Kakinada-533450.

Please take notice that the above petitioners have filed the case for grant of compensation for the death of by name K. Marku, in a motor vehicle accident which occurred on 26-09-2024 under the limits of **P.S. Gannavaram UPS.**
The above case is posted to **04-11-2025 at 10.30 AM** for your appearance

IN THE COURT OF THE MVACT CUM CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No. 607 OF 2025

Between:
Pallepogu Mukanya and Others ...Petitioners
AND
P. Adam and Others ...Respondents

To,
Res No. 1
Pallepogu Adam, S/o. Musalaiah, Aged: Major, Occ: Business, R/o.1-21, Thukapalle Village and Mandal, Yadadri District-508112.
Res No. 2
Kopisetti Mangamma, W/o. Rambabu, Aged: Major, Occ: Business, R/o. 1-42, Madhavapattanam, Samalkot, Kakinada-533450.

Please take notice that the above petitioners have filed the case for grant of compensation for the death of by name K. Marku, in a motor vehicle accident which occurred on 26-09-2024 under the limits of **P.S. Gannavaram UPS.**
The above case is posted to **04-11-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]
Sd/- **K. ANAND REDDY,**
D. VENKAT RAMANA, Advocates,
Counsel for the Petitioners,
Off: Flat No. 212, Jamuna Towers,

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-ASSISTANT SESSIONS JUDGE RANGAREDDY DISTRICT:: AT KUKATPALLY
Insolvency Petition No. 5 of 2021

BETWEEN:
Rachamallu Raghu, ... PETITIONER
AND
Mallaiah & 41 Others ... RESPONDENTS

To,
R-03. Chandrashekhar, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, Sri Kanya Fashion Designers, No. 139, Padmavathi Plaza, KPHB colony, Hyderabad-072.
R-06. Venkateswarlu, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, Flat No.110, Garudadri Block, Seven Hills Apartments, Nizampet Road, Hyderngar, Kukatpally, Hyderabad - 500090.
R-10. Rachamallu Rajeswari, W/o. R. Hanumanth Rao, Age: Major, Occ: Housewife, Sri Kanya Fashion Designers, No. 139, Padmavathi Plaza, KPHB colony, Hyderabad-072.
R-11. Jinender, S/o. Not Known to Petitioner, Age:Major, Occ: Business, Door No. 3-1-216 / 220, No. JV2, Somasundaram Street, Saroini devi Road Opp. Manu cinema, Hyderabad-500003.
R-12. Jaggaiah, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, No. 358/B, Subhashnagar, Pipe Line Road, IDA, Jeedimetla, Hyderabad – 500055.
R-13. M/s. VHM Electricals Pvt. Ltd. Rep. by Jinender, S/o. Not Known to Petitioner, Door No.3-1-216/220, No. JV2, Somasundaram Street, Saroini Devi Road, Opp. Manu Cinema, Hyderabad-500003.
R-17. Shekar, S/o Not Known to Petitioner, Age: Major, Occ: Pvt. Service, Flat No.62, Plot No.8/61/8, Opp. Lane to Rahim Baba Tailors, Srinivas Nagar, Chintal, Hyd - 54
R-18. Malleswara Rao, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business C/o. Shiva, Flat No.112, Bhavya's Laxmi Nivas, Nagarjuna Homes, Nizampet Road, Hydernagar, Kukatpally, Hyderabad-500090.
R-19. Maruthi Krishna, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Pvt. Service, Flat No. 401, Bhavya's Laxmi Nivas, Nagarjuna Homes, Nizampet Road, Hydernagar, Kukatpally, Hyderabad- 500090.
R-23. Prasad, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, M/s. EMG Power Technologies, Plot No.26, Prasanti Nagar, Shaktipuram, IDA, Kukatpally, Hyd-72.
R-26. Ram Prasad, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, M/s. Smart Line Systems, Plot No.71, Road No.11, Ramnaresh Nagar, Hyder Nagar, Hyderabad - 500085
R-27. Sadasivam, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Service, 3rd Floor, Block M, Basanth Vihar, Near Bharani Complex, Minister's Road, Sec'bad - 03.
R-28. Mr. Arun Babu, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Pvt. Service, C/o V. Subba Rao, M/s. Vijaya engineering, 7-722, Old Airport Road,Fateh Nagar, Sobhana Colony, Balanagar, Hyd -500042.
R-29. Mr. Ramesh, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Pvt. Service C/o V. Subba Rao, M/s. Vijaya engineering, 7-722, Old Airport Road, Fateh Nagar, Sobhana Colony, Balanagar, Hyd-500042.
R-33. M/s. EMG Power Technologies, Rep. by its Proprietor Mr.Prasad, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, Plot No.26, Prasanti Nagar, Shaktipuram IDA, Kukatpally, Hyderabad-500072
R-34. E Narayan Elex India (P) Ltd. Rep. by Mr. Chetan, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, No. 101 & 102, Kaizen Mirza White House, H. No. 1-20-268, Sy.No.72, Opp. Hockey Stadium Entrance, Begumpet, Secunderabad – 500003.
R-35. Jaya Steels, Rep. by its proprietor Mr. Rajesh, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business 11/70/F/12 &13, GP Complex, Fathenagar, Hyd-18.
R-37. Paradise Electricals & Engg. Co. Rep. by Mr. Surjeet Singh, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, Plot No.7/2, TIE, Opp. Reliance Petrol Pump, Balanagar, Hyderabad-500037.
R-38. Pioneer Electricals, Rep. by Mr. Murali, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, R/o. No.5 2-336/2, Hyder Basti, Traffic Police Station Road, RP Road, Secunderabad-500003.
R-39. Montex Steels, Rep. by Mr. Rakesh, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, Door No.4-2-283, Near City Light Hotel, Old Bhoiguda, Secunderabad -3.
R-41. Sree Venkateswara Powder Coating Works, Rep. by Mr. Sanjeeva Rao, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Business, Post Office Lane, Balanagar, Hyderabad - 500042.
R-42. Smt. Asha Agarwal, W/o. Rajesh Agarwal, Age: Major, Occ: Business, O/a Plot No. A- 15, A.P.I.E, Balanagar, Hyderabad-500037.
... RESPONDENTS

Sir/Madam,
Please take notice that the above named Petitioner filed the above Petition seeking the relief of Insolvency. Summons and notices could not be served against you and the Honourable Court was pleased to permit the Petitioner for publication for service of notices by way of substituted service. You are hereby directed to enter appearance either in person or through your counsel duly authorized to represent you on **24.09.2025** at **10.30**am before the Honorable Court mentioned above, else, the Honorable Court will be pleased to set you ex-parte and decide the Petition on merits as per the material evidence available on record before the court.

(BY ORDER OF THE COURT)
K. SUKUMAR
ADVOCATES
2-2-1055/76/A/4, New Govt. High School Lane
M/s. Thakur Anoop Thakur Amberpet, Hyd - 13.

పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం

- సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పర్యావరణానికి హానిచేయని మట్టి విగ్రహాలతో వినాయకచవితి పండుగను నిర్వహించుకుందామని సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక అన్నారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సమాచార్ భవన్‌లో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమిషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ చతుర్థి పది రోజుల పాటు జరిగే ముఖ్యమైన పండుగ అని గుర్తుచేశారు. రసాయనాలు, పిఒపితో తయారుచేసిన గణపతి విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, పిఒపి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ రాధాకిషన్, డిప్యూటీ డైరెక్టర్లు ఎం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - హైదరాబాద్ : నగరంలో జరిగిన 2వ సౌత్ జోన్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్‌లో తమిళనాడుకు చెందిన మహిపాల్ సింగ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమతి నల్లబంటూ అద్భుత ప్రదర్శనతో టైటిళ్లను గెలుచుకున్నారు. ఈ టోర్నమెంట్‌ను టెన్పిన్ బౌలింగ్ అసోసియేషన్ (తెలంగాణ) ఆధ్వర్యంలో గేమ్ ఎక్స్‌ట్రీమ్ బౌలింగ్ సెంటర్‌లో నిర్వహించారు. విజేతలకు బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ఛైర్మన్ డాక్టర్ జగదీష్ బాబు రంగిశెట్టి బహుమతులు అందజేశారు.

హైదరాబాద్‌లో హిల్టన్ హోటల్స్ విస్తరణ

హైదరాబాద్ : నగరంలో తమ కార్యకలపాలను విస్తరించినట్లు హిల్టన్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ వెల్లడించింది. ఇప్పటికే ఒక్క హోటల్, రిసార్ట్ కలిగిన ఈ సంస్థ తాజాగా శ్రీ వెంకటేశ్వర హోటెల్స్ అండ్ కన్వెన్షన్‌తో కలిసి గచ్చిబౌలిలో 2029 జనవరిలో కొత్త హోటల్‌ను తెరువడానికి ఒప్పందం కుదుర్చుకుంది. 304 గదులతో దీన్ని అందుబాటులోకి తేనంది. ఇది 62,000 చదరపు అడుగుల ఈవెంట్ స్థలంతో నగరంలోని అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్లలో ఒకటిగా నిలువనుందని హిల్టన్ ప్రతినిధి జుబిన్ సక్సేనా తెలిపారు. హైదరాబాద్‌లోని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు హిల్టన్ బ్రాండ్‌తో అధిక నాణ్యత ఆతిథ్యం అందిస్తామన్నారు. హిల్టన్‌తో భాగస్వామ్యం వ్యాపార, పర్యాటకుల అవసరాలను తీరుస్తుందని వెంకటేశ్వర హోటల్స్ అండ్ కన్వెన్షన్ మేనేజింగ్ పార్టనర్ ఆర్ వెంకట్ రమణ పేర్కొన్నారు.

నగరంలో మింత్రా స్పీడ్ డెలివరీ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్ : ఇ-కామర్స్ సంస్థ మింత్రా హైదరాబాద్‌లో తన ఎం-నౌ స్పీడ్ డెలివరీ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఇక్కడి నుంచి 500 పైగా బ్రాండ్‌లకు చెందిన 8,000 పైగా ట్రెండీ ఉత్పత్తులను 30 నిమిషాలలో డెలివరీ చేయనున్నట్లు పేర్కొంది. పండుగ సీజన్‌కు ముందు 60 పైగా డార్క్ స్టోర్‌ల మద్దతుతో నమ్మకమైన డెలివరీ సమయాలను అందించనున్నట్లు ఆ కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ షారన్ పైస్ పేర్కొన్నారు.

తాగుడుకు బానిసై భార్యను చంపిన భర్త

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహిళలపై అఘాయిత్యాలు.. హత్యలు పెరిగిపోతున్నాయి.. హైదరాబాద్‌లో ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త.. గర్భిణిగా ఉన్న భార్యను చంపి ముక్కలు చేసి మూసీలో పడేసిన ఉదంతం కేసు విచారణ కొనసాగుతూనే ఉండగా... మరో ఘటన వెలుగుజూసింది. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని బైరంపల్లి గ్రామంలో తాగుడుకు బానిసైన భర్త భార్యను చంపేశాడు. ఇందుకు సంబంధించి ఎస్ఐ శివ నాగేశ్వర్‌నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. బైరంపల్లి గ్రామానికి చెందిన బండారి బుచ్చయ్య భార్య బాలమణి (40). కొద్ది రోజుల కిందట వారి కొడుకు బండారి గణేష్ చనిపోవడంతో బుచ్చయ్య మద్యానికి బానిసయ్యాడు. తరచూ బాలమణితో గొడవ పడుతుండేవాడు. సోమవారం మధ్యాహ్నం ఇంట్లో పడుకున్న బాలమణిని గొడ్డలితో నరికి చంపాడు. ఈ విషయంపై వారి కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు వెంటనే ఘటనాస్థలానికెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

సీలింగ్ భూబాధిత రైతులకు న్యాయం చేయాలి

- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే సమస్య జటిలం
- సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తాను : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి
- రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో రైతులతో కలిసి నిరసన
- భూమి వద్దకెళ్తుండగా జాన్‌వెస్లీ సహా నాయకుల అరెస్ట్

జాన్‌వెస్లీని అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

న్యాయం కోసం పోరాడుతున్న సీలింగ్ భూ బాధితుల పట్ల రెవెన్యూ అధికారులు వ్యవరిస్తున్న తీరు బాధాకరమని, రైతులకు న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని కోరారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజీపూర్ గ్రామ రెవెన్యూ సర్వే నెం.274, 275, 276, 277, 278, 281లో 125 మందికి పాసు బుక్కులు ఇవ్వాలనే డిమాండ్‌తో సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ బాధితులనుద్దేశించి ప్రసంగించారు. స్థానిక రైతులకు 125 ఎకరాల భూమిని 1991లో సీలింగ్ పట్టాలిచ్చారన్నారు. రైతులు ఆ భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే, తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ధరణిలో రైతుల భూవివరాలు నమోదు చేయకుండా కొత్త పాసుబుక్కులు ఇవ్వలేదన్నారు. ఈ విషయంపై కొంతకాలంగా సిపిఎం ఆధ్వర్యంలో రైతులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇబ్రహీంపట్నం ఆర్‌డిఒ, స్థానిక తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదన్నారు. ఇక్కడ భూముల ధరలు కోట్లకు పరుగెత్తడంతో బడా రియల్ వ్యాపారుల కన్ను ఆ భూమిపై పడిందన్నారు. రెవెన్యూ అధికారులు కూడా వారివైపే మొగ్గు చూపడంతో బాధితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే సమస్య ఇంతవరకు వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే భూబాధిత రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట శాంతియుత ఆందోళనకు దిగినట్టు చెప్పారు. వారికి సిపిఎం అండగా నిలిచిందన్నారు. ఈ రైతుల సమస్యను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

ధర్నా అనంతరం భూమిని పరిశీలించేందుకు వెళ్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతోపాటు నాయకులు, రైతులను పోలీసులు అరెస్టు చేశారు. కొంతమందిని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు, మరికొంత మందిని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నరసింహ, గుండె శివకుమార్, ముత్యాలు, బాలరాజు మహేష్, రాములు, రంగయ్య, రవి ఎలకపల్లి మహేష్, బాలరాజ్, కట్ట సత్తయ్య తదితరులు ఉన్నారు. వారిని సాయంత్రం విడిచిపెట్టారు.

సిపిఎం జిల్లా కమిటీ ఖండన

రైతులకు అండగా నిలిచిన సిపిఎం నాయకుల పట్ల పోలీసులు వ్యవరించిన తీరు, అక్రమ అరెస్టులను పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఖండించింది. అక్రమ అరెస్టులకు భయపడేదిలేదని స్పష్టం చేసింది. రైతులకు పట్టా పాస్ బుక్కులు వచ్చేవరకు భూ పోరాటం కొనసాగుతుందని పేర్కొంది.

సామ్యవాద భావాలతో 'ముందడుగు'

ప్రజాశక్తి - కల్చరల్

ఆంధ్ర ప్రాంతంలో బ్రిటిష్ పాలకులకు తొత్తులుగా మారి జమీందరులు భూస్వామ్యులు సామాన్య ప్రజలు పై చేసిన అకృత్యాలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సామ్యవాద భావాలగల వ్యక్తి సమాజాన్ని కదిలించిన కథ ముందడుగు నాటకం. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై ప్రముఖ నాటక సంస్థ రస రంజని నిర్వాహణలో సమాహార థియేటర్ గ్రూప్ హైదరాబాద్ వారిచే నాటి కమ్యూనిస్ట్ వాదులు వాసిరెడ్డి భాస్కర రావు సుంకర సత్యనారాయణ కలసి రచించిన ముందడుగు నాటకం రత్న శేఖర్ దర్శకత్వంలో ప్రదర్శించారు. కుల మత బేధాలు లేకుండా భూస్వాముల దోపిడికి గురైన ప్రజలను ఏకం చేసి వామ పక్ష అభ్యుదయ భావాలతో ఉద్యమించిన యువకుడు నారాయణరావును నాటి పోలీస్ వ్యవస్థ జమీందారీలకి వత్తాసు పలుకుతూ అక్రమ కేసులు పెట్టి వేధింపునకు గురిచేసిన వైనం కథనం సాగింది. ఆధునిక భావాలు కల కథా నాయకి గాంధీ సిద్ధాంతం నమ్మిన కథా నాయకుడు తల్లి వారి సంభాషణలు ఆసక్తితో ఆలోచనలో పడేస్తాయి. 1945లో రచించిన ముందడుగు నాటకం పలు ప్రదర్శనల తరువాత నాటి బ్రిటిష్ ప్రభుత్వం నిషేధం విధించింది నాటి సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు నేటి కాలంలో అన్వయించి కొనేలా ఉన్నాయి. నాటకంలో ప్రతి పాత్రకు నటీనటులు న్యాయం చేసారు. రసరంజని అధ్యక్షుడు డాక్టర్ కెవి రమణ తన అభినందన నటులకు తెలిపారు. అరుణ్ కుమార్ నట రాజ్ మోహన్ సేనాపతి రామ కోటేశ్వర రావు తదితరుల సంస్థ సభ్యులు పర్యవేక్షణ చేశారు.

సినీ, టివి రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

ప్రజాశక్తి - కల్చరల్

సినీ టివి రంగకార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ మూవీ టివి అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, డిప్యూటీ స్పీకర్ రాంచంద్రు నాయక్, హీరో శివాజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. సినీ కార్మికుల సమస్యలపై త్వరలోనే కార్మిక శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. మూవీ, టివి ఆర్టిస్ట్ యూనియన్ కార్యాలయానికి స్థలం కేటాయింపు విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కళాకారులకు పెన్షన్ కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని మంత్రి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పురోగతిలో కళాకారుల పాత్ర అత్యంత కీలకమనన్నారు. డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ..మన సంస్కృతిని, భవిష్యత్తు తరలను అందించాల్సిన బాధ్యత కళాకారులపై ఉందన్నారు. సినీ నటుడు శివాజీ మాట్లాడుతూ.. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించగలరని ఆయన తెలిపారు.

దేశానికి ఉపయోగపడేలా ఉన్నత హోదాకు చేరాలి

- కాళేశ్వరం ఇంజనీర్ల మాదిరిగా మీరు కావద్దు
- విద్యార్థులకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సూచన

కార్యక్రమంలో మాట్లాడుతున్న నరసయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశానికి ఉపయోగపడే విద్యను చదివి ఉన్నత హోదాలోకి రావాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య విద్యార్థులకు సూచించారు. కాళేశ్వరం నిర్మించిన ఇంజనీర్ల మాదిరిగా తయారవ్వొద్దని, ఎవరికీ తలవంచొద్దని, దోచుకుని దాచుకునే వాళ్లను నిలదీయాలని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం లోక్‌నాయక్ భారతరత్న జయప్రకాష్ నారాయణ స్మారక అవార్డు-2025 కార్యక్రమం చైర్మెన్ రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ.. ఇప్పుడున్న ఈ వ్యవస్థ మార్పు కోసం జరుగుతున్న పోరాటంలో మీరందరూ కలిసి రావాలన్నారు. చదువుతూ.. ఉన్న సమయంలోనే మీరు ఎంచుకున్న మార్గం ఈ దేశ దశ దిశను మార్చే విధంగా ఉండాలన్నారు. గతంలో అనేక మంది ఇంజనీర్లు సమాజ హితం కోరి పనిచేసిన వారున్నారని, వారిని స్ఫూర్తిగా ఎంచుకోవాలని చెప్పారు. ఎవరికీ తలవంచకుండా పనిలో నిబద్ధతతో ఉండాలని, భవిష్యత్‌లో మీరు నిర్మించే ఏ ప్రాజెక్టు అయినా తరతరాలుగా మన్నికగా నిలబడే విధంగా ఉండాలని సూచించారు. రాష్ట్రాన్ని కుదిపేసిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన ఇంజనీర్ల దగ్గర సమాధానం లేదని, పెద్దాయిన చెప్పింన్రు.. చేశామని చెప్పడం తప్ప వారు చదివిన చదువుకు విలువ లేకుండా పోయిందని విమర్శించారు. ప్రస్తుతం మన రాజకీయ వ్యవస్థలో దోచుకుని దాచుకునే వారే దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, అలాంటి వారిని నిలదీయడానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం ప్రముఖ రచయిత, దర్శకులు, నటులు తనికెళ్ల భరణి, కళాశాల చైర్మన్ రవికుమార్, సీనియర్ న్యాయవాది మనోహర్‌రెడ్డి కలిసి గుమ్మడిని సన్మానించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి ఎ రాములు, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల భూములపై కన్నేసిన బడాబాబులు

- సర్వే చేస్తున్న అధికారిని అడ్డుకున్న బాధిత రైతులు
- జయశంకర్ జిల్లా చిట్యాలలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కైలాపూర్ శివారులోని 190వ సర్వే నెంబర్‌లో ఉన్న 16 ఎకరాల 4 గుంటల భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ పట్టాలు సృష్టించుకొని అక్రమంగా సర్వే చేయిస్తుండటంతో బాధిత రైతులు వారిని అడ్డుకుని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ భూమికి సంబంధించిన 20 మంది బాధిత రైతులు మాట్లాడారు. 1963 నుంచి తమ తాత ముత్తాతల కాలం నుంచే ఈ భూమిని సాగు చేసుకుంటున్నామని తెలిపారు. నవాబుపేట గ్రామానికి చెందిన కొందరు దొంగ పట్టాలు సృష్టించి తమను బెదిరిస్తూ ప్రతి సంవత్సరం సర్వే చేయిస్తున్నారని వాపోయారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండానే దౌర్జన్యంగా కొలతలు వేయడం సరికాదన్నారు. జిల్లా సర్వేయర్ గణేష్ జాదవ్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకే సర్వే చేస్తున్నామని, గతంలో రెండుసార్లు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారని తెలిపారు.

ఈ విషయంపై రైతులకు ఏమైనా ఆధారాలు ఉంటే జిల్లా కలెక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. కాగా, కొంత సమయం ఇస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి తమ ఆధారాలు చూపిస్తామని బాధిత రైతులు కోరగా, సర్వేయర్ అందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కణుకుల అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి, చంద్రారెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, విజేందర్, ఏనుగు వజ్రమ్మ, ఏనుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతురు మృతి

- చేవెళ్ల పిఎస్ పరిధిలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వెనకనుంచి బైకును లారీ ఢీకొన్న ఘటనలో తండ్రీ కూతురు మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం బిరెల్లి గ్రామానికి చెందిన తాంద్ర రవీందర్ (32) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని కుమార్తె తాంద్ర కృప (13) మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామ పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నది. రవీందర్ తన కూతురును ఇంటికి తీసుకెళ్లేందుకు సోమవారం పాఠశాలకు వచ్చాడు. కృపను తీసుకుని బిరెల్లి గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా.. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో హైదరాబాద్ నుంచి వికారాబాద్ వైపు వెళ్తున్న సిమెంటు లారీ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీకూతురు ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

డెంగీతో చిన్నారి మృతి

- రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లిలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో డెంగీ వ్యాధితో చిన్నారి మృతిచెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఇందిరానగర్‌కు చెందిన సారుగు బాలయ్య-సంధ్య దంపతుల కుమార్తె సహస్ర (8) సిరిసిల్ల పట్టణంలోని ఒక ప్రయివేట్ పాఠశాలలో రెండో తరగతి చదివేది. మూడ్రోజుల కిందట సహస్ర అనారోగ్యానికి గురికాగా, సిరిసిల్లలోని ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి డెంగీగా నిర్ధారించారు. చికిత్స పొందుతున్న క్రమంలోనే పరిస్థితి విషమించి సోమవారం తెల్లవారుజామున సహస్ర మృతిచెందింది. ఇందిరమ్మ కాలనీలో పారిశుధ్య లోపం తీవ్రంగా ఉందని, మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడం, చెత్త కుప్పలను తొలగించకపోవడంతో పందులు, ఈగలు, దోమలు పెరిగి వ్యాధులు ప్రబలుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

నిరసన తెలుపుతున్న గిరిజన రైతులు

గిరిజనులపై అక్రమ కేసులు

- అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు గిరిజన సంఘం ఫిర్యాదు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో 70 ఏళ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులను అటవీ అధికారులు అక్రమంగా అరెస్టులు చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో బాధిత రైతులతో కలిసి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మానాయక్, ఆర్.శ్రీరాం నాయక్, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.బాల్యానాయక్ ఫిర్యాదు చేశారు. గిరిజనుల భూములను అటవీ శాఖ అధికారులు బలవంతంగా లాక్కొని మొక్కలు నాటారని, అడ్డుకున్న గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం, కిష్టాపూర్ తండా శివారులోని సర్వే నెం:34/8 లో 12 ఎకరాల పోడు భూములను గత 70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ భూములపై 30 ఏళ్ల కిందట ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని తెలిపారు. సాగుచేస్తూ జీవిస్తున్న గిరిజన రైతులు గత ఏడాది బతుకుదెరువు కోసం వలసలు వెళ్లిన సమయంలో వీరి భూముల్లో అటవీ శాఖ అధికారులు బలవంతంగా మొక్కలు నాటారని పేర్కొన్నారు. తమ భూముల్లో మొక్కలు నాటడాన్ని అడ్డుకున్న 12 మంది గిరిజనులపై అక్రమంగా కేసులు నమోదు చేశారని తెలిపారు. తీవ్రమైన నేరాలు చేసిన వారిపై పెట్టే పిడి కేసులను గిరిజనులపై పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ చట్టం సెక్షన్ 447, 427 ఐపిసి 329(3), 324 (4) బిఎన్ఎస్ ఆఫ్ పిడిపిపి లాంటివి పెట్టి తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. గిరిజనులు సాగుచేస్తున్న భూముల్లో వ్యవసాయ బోర్లు, బావులు, విద్యుత్ కనెక్షన్లు, సహకార బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందుతున్నారని గుర్తుచేశారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం వీరికి హక్కుపత్రాలివ్వాలని విజ్ఞప్తి చేసినా ఇవ్వకుండా అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని తెలిపారు. పోడు భూములపై గిరిజనులకు ఉన్న రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న అటవీ శాఖ అధికారులపై చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేసేందుకు ఆదేశాలివ్వాలని గిరిజన సంఘం నేతలతో పాటు బాధిత గిరిజనులు ముడావత్ మంగమ్మ, బొజ్జమ్మ, హునీ బాయి, మోతి బాయి, గోపాల్, భోజ్యా, లాలు, రమేష్ కోరారు.

ధర్నాలో దర్శనాల మల్లేష్ తదితరులు

బాధితులకు నష్టపరిహారం అందించాలి

- సిపిఎం ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామంలో వరదలతో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా తరలివచ్చి బైటాయించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. వరదతో నష్టపోయిన పేదల ఇండ్లను అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలన్నారు. కొంతమందికే పది కేజీల చొప్పున బియ్యం చెల్లించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, తక్షణ సహాయం కింద రూ.25 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.మంజుల, నాయకులు ధొనిపెల్లి స్వామి, హరిఫా బేగం, బాధితులు ఎస్.స్వామి, కొలిపాక అశోక్, విలాస్, బహునే రాజు, రింగాని సురేఖ, వైశాలి, సుజాత, రాధ పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న ఎఎస్‌పి శివం

నకిలీ ఐడి కార్డులతో టోకరా

- ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి రూ.72 లక్షలు వసూలు
- నిందితుడు అరెస్ట్ : ఎఎస్‌పి శివం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వంలో సీనియర్ ఉద్యోగులతో పరిచయాలు ఉన్నాయంటూ ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నకిలీ ఐడీ కార్డులు చూపించి నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న ఘరానామోసగాడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ములుగు జిల్లా ఏటూర్‌నాగారం ఎఎస్‌పి శివం ఉపాధ్యాయ ఈ కేసుకు సంబంధించిన వివరాలను విలేకరులకు వెల్లడించారు. సోమవారం ఉదయం వెంకటాపురం స్థానిక బస్టాండ్ సమీపంలో ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా.. అనుమానాస్పదంగా సంచరిస్తున్న అనిల్ నాయక్ అలియాస్ కేతన్‌ను తనిఖీ చేశారు. అతని వద్ద నకిలీ ఐడీ కార్డులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రభుత్వ పెద్దలతో సంబంధాలు ఉన్నాయంటూ నిరుద్యోగులను మోసం చేసి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేసినట్టు విచారణలో వెల్లడైంది. 2019లో వెంకటాపురం మండలంలో లావణ్య అనే మహిళకు ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఆమె స్నేహితులైన రామకృష్ణ, శ్రీలేఖ, మురళీకృష్ణ, ప్రశాంత్, నరసింహారావు, మహేశ్వరి, శంకర్, చైతన్య, మన్మథరావు, కళ్యాణ్ దొర, పద్మ, వెంకటలక్ష్మి, మహేష్, లక్ష్మి, లక్ష్మి, పవన్, అజ్మల్, సుమలత, సునీల్, పార్వతి, మురళికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి వారి నుంచి 2020-22లో మొత్తం రూ.72 లక్షలు వసూలు చేసినట్టు బాధితులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఏజెన్సీలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసే వారిని ప్రజలు నమ్మొద్దని ఎఎస్‌పి తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాలపై నోటిఫికేషన్లు ఇస్తుందే తప్ప మధ్యవర్తుల ద్వారా ఉద్యోగాలు రావని ప్రజలు గ్రహించాలని అన్నారు. నకిలీ ఐడి కార్డులతో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే వివరాలను పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ ముత్యం రమేష్, ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు పాల్గొన్నారు.